# BBC LEARNING ENGLISH
# **English Together**
## Flooding

*This is not a word-for-word transcript*

**సౌమ్య**

హలో బాగున్నారా? English Together కార్యక్రమానికి స్వాగతం. ప్రస్తుతం చర్చల్లో ఉన్న ఏదైనా ఒక అంశం గురించి మీరూ మాట్లాడాలనుకుంటున్నారా? దానికి ఉపయోగపడే భాషను మీరిక్కడ నేర్చుకోవచ్చు. నేను సౌమ్య. ఇదిగో నాతో పాటూ ...

**Tom**

Hi everybody, I'm Tom and it's pretty wet here in the UK at the moment, isn't it, Sian?

**Sian**

It certainly is! Hello everybody! Today we're going to be talking about floods and flooding.

**సౌమ్య**

A flood అంటే వరద. 'Flooding' అంటే వరదలతో ముంచెత్తడం.

ఇవాల్టి ప్రశ్న: UK యొక్క Channel 4 News ప్రకారం గడిచిన 20 యేళ్లల్లో ప్రపంచవ్యాప్తంగా వరదబాధితులు ఎంతమంది?

a) 50 మిలియన్లు

b) 1 బిలియన్

c) 2 బిల్లియన్లు

జవాబు తెలుసుకునేముందు BBC Radio 4 లో వచ్చే *Costing the Earth* కార్యక్రమంలో కొంత భాగం విందాం. ఇటీవల UK లో వచ్చిన వరదలకు కారణాల గురించి చెప్తున్నారు. విందాం.

**News**

Mark Gimmett is just one of the thousands of people who watched as their homes and belongings were ruined this summer in the worst floods in sixty years. The weather was, of


© British Broadcasting Corporation 2018

course, the main cause, but 75% of our land is farmland and today Costing the Earth is asking if intensive farming is contributing to the problem and if farmers should be asked to change the way the farm to help avoid more floods.

**Tom**
So, the presenter mentioned how, mainly, the weather was responsible for floods but she also suggested that farming might have something to do with it, too.

**Sian**
I'm not sure, to be honest. People seem to blame farming for lots of things at the moment. It's not the farmers' fault that rivers are swollen, is it?

**సౌమ్య**
'Swollen' అంటే వాచు/వాపు లేదా ఉబ్బు. First, the river 'swells' with water. అంటే నది లేదా చెరువు నీళ్లతో వాచిపోవడం లేదా ఉబ్బిపోవడం. మనం నదులు ఉప్పొంగాయి అంటాం కదా! ఇక్కడ swell అనేది క్రియాపదం. 'Swollen' అని విశేషణంగా కూడా వాడొచ్చు. We can also use 'swell' and 'swollen' for injuries, right?

**Sian**
Correct, it's not a very positive adjective, generally. Why do you think she blames farming, anyway?

**Tom**
She spoke about the quality of land used in farming. There's an idea that as soil becomes eroded, it becomes less able to hold water.

**సౌమ్య**
Eroded అంటే ఒరుసుకుపోవడం లేదా కోసుకుపోవడం. And, as soil erosion occurs, it can loosen the land, too. 'Soil erosion' అంటే నేలకోత, భూమి ఒరుసుకుపోవడం.

**Sian**
Exactly! So with more water and less stable land, is it any surprise that rivers burst their banks?


© British Broadcasting Corporation 2018

**సౌమ్య**

Good point! 'River 'bank' అంటే నది ఒడ్డు. 'To burst' అంటే చిట్లిపోవడం లేదా కోసుకుపోవడం. 'River has 'burst its banks' అంటే నది ఒడ్డు కోసుకుని పొంగి పొర్లి ప్రవహించడం. వరదలొచ్చినప్పుడు నదీప్రవాహం ఒడ్డు దాటి ముంచెత్తేస్తుంది కదా!

**Sian**

Have any rivers near you ever burst their banks?

**సౌమ్య**

Yes, a lot. It can be very dangerous when river banks burst. Do you have any protection from flooding in the UK?

**Tom**

Well, in London we do have a flood barrier to make sure we aren't swept away but it's getting very old.

**సౌమ్య**

Ah! 'To sweep away' means to remove completely... ఊడ్చుకుపోవడం లేదా తుడుచుకుపోవడం. A flood barrier అంటే కరకట్ట...నదికి వరదలొచ్చినప్పుడు నీటి ఉధృతిని అడ్డుకోవడానికి కట్టే ఎత్తైన గట్టులను కరకట్టలంటారు.

**Sian**

Anyway, talking of flooding around the world, can you give us the answer to today's quiz?

**సౌమ్య**

Certainly! జవాబు C . గత 20 యేళ్లల్లో ప్రపంచవ్యాప్తంగా 2.3 బిలియన్లు అంటే 230 కోట్ల కంటే ఎక్కువమంది వరదబారిన పడ్డారు.

**Tom**

That's more or less a quarter of the world's population! Maybe flood barriers aren't working well enough and we need some other preventative measures?


© British Broadcasting Corporation 2018

**సౌమ్య**

Preventative measures అంటే నివారణ చర్యలు. అవును, నివారణ చర్యలు తీసుకోవడం మేలు. మనదేశంలో కూడా వరదల తాకిడి ఎక్కువ. 2005లో భారత పార్లమెంట్ జాతీయ విపత్తు నిర్వహణా చట్టాన్ని రూపొందించింది. తర్వాత కేంద్ర ప్రభుత్వం 'National Disaster Management Authority' – 'జాతీయ విపత్తు నిర్వహణా సంస్థ'ను ఏర్పాటు చేసింది. ఈ సంస్థ అంచనా ప్రకారం సగటున ఏడాదికి 75 లక్షల హెక్టార్ల భూభాగం వరద ముప్పును ఎదుర్కొంటోంది. వరద వలన కనీసం 1600 మంది ప్రాణాలు కోల్పోతున్నారు. వరదలు వచ్చాక నష్టాన్ని ఎలా పూడ్చాలో కాకుండా వరదలను ముందే నివారించే మార్గదర్శకాలను తయారుచేసే దిశగా ఈ జాతీయ విపత్తు నిర్వహణా సంస్థ పనిచేస్తుంది.

**Sian**

I know what measures I'm going to take to prevent my stuff getting damaged in floods.

**Tom**

What's that Sian?

**Sian**

I'm going to buy a flat at the top of a very tall building. Perfect!

**Tom**

But if the soil around the building gets eroded, the building will be dangerous and it will be unstable…

**Sian**

Ah, oh yeah…

**Tom**

Never mind, you'll have to find a new plan, Sian.

**సౌమ్య**

Better luck next time, Sian! సరే, ఇవాళ నేర్చుకున్న అంశాలను మరోసారి పరిశీలిద్దాం.


© British Broadcasting Corporation 2018

నదులపై వరదలు – floods ప్రభావం గురించి మాట్లాడుకున్నాం. దీనికి సంబంధించిన పదాలను మరోసారి మననం చేసుకుందాం. ‘Swollen’ – ఉబ్బిపోవడం/ఉప్పొంగడం, ‘soil erosion’ – నేలకోత, ‘river bank’ – నది ఒడ్డు, ‘to burst’ – కోసుకుపోవడం, ‘to sweep away’ – తుడిచిపెట్టుకుపోవడం. అంతా విన్నారు కదా! మీ అభిప్రాయం ఏమిటి? వరదలను ఏ రకంగా నివారించొచ్చు? మీకు తోచిన కొత్త పరిష్కారాలు ఏమైనా ఉంటే మా ఫేస్బుక్ పేజ్‌లో మాతో పంచుకోండి.

Thanks for joining us and see you next time for more English Together! Bye!


© British Broadcasting Corporation 2018